'తమ్మినేని'కి మంత్రి పొంగులేటి పరామర్శ

తమ్మినేనిని పరామర్శిస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి, జనవరి 18 : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం హైదరాబాద్‌లో పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. మంత్రితోపాటు డీసీసీబీ మాజీ చైర్మన్ ముప్వా విజయ్‌బాబు తదితరులు ఉన్నారు.

'కందాళ' పరామర్శ..

మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తమ్మినేని వీరభద్రంను గురువారం పరామర్శించారు. ఏఐజీ ఆసుపత్రిలో తమ్మినేనిని పరామర్శించి వైద్యులతో మాట్లాడారు.

నిర్మాణ దశలోనే కూలిన 'గ్రీన్‌ఫీల్డ్' వంతెన

- వైరాలో ముగ్గురు కూలీలకు స్వల్ప గాయాలు
- అధికారుల నిర్లక్ష్యం వల్లే అంటున్న స్థానికులు

కూలిపోయిన గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన స్లాబ్

వైరా టౌన్, జనవరి 18: గ్రీన్ ఫీల్డ్ హైవే వంతెన నిర్మాణ దశలో కూలిపోవడంతో ముగ్గురు కూలీలకు స్వల్ప గాయాలు కాగా.. పలువురికి పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన వైరా మండలంలోని సోమవరం గ్రామం వద్ద గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం – దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా సోమవరం గ్రామం వద్ద మధ్యాహ్నం అండర్ పాస్ వంతెనకు స్లాబ్ వేశారు. అయితే సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ముగ్గురు కూలీలకు స్వల్ప గాయాలు కాగా.. స్థానికంగా ప్రథమ చికిత్స చేశారు. మిగతా కూలీలకు పెను ప్రమాదం తప్పింది. స్లాబ్ కింద ఐరన్ సెంట్రింగ్, జాకీలు సక్రమంగా లేకపోవడంతో స్లాబ్ కూలినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. స్లాబ్ వేసిన గంటల వ్యవధిలోనే కూలిపోవడంతో స్థానికులు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వంతెన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రియదర్శిని కళాశాలలో విద్యార్థులకు శిక్షణ

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల చైర్మన్ నవీన్‌బాబు

ఖమ్మం రూరల్, జనవరి 18: విద్యార్థుల్లో సాంకేతికతో కూడిన నైపుణ్యం కలిగిన వాళ్లకు బహుళజాతి కంపెనీలు పెద్దపీట వేస్తున్నాయని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు అన్నారు. కళాశాలలో గురువారం నిర్వహించిన ఐడియాథాన్ ఐదురోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు నేటి పరిస్థితులకు అనుగుణంగా ముఖ్యమైన సవాళ్లను పరిష్కరించడానికి ఈ వర్క్‌షాపు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంటర్నిషిప్ ద్వారా ప్రయోగాత్మకంగా అనుభవాన్ని అందిస్తాయని అన్నారు. కళాశాల డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, ప్రిన్సిపల్ డాక్టర్ గోపాల్, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ముసగాల పుల్లయ్య**, వయస్సు : 50 సం॥లు, తండ్రి : **సత్యం**, నివాసం : ఇ.నెం. 5-121, ఇందిరమ్మ కాలనీ, వైరా పట్టణం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు, జిల్లా పరిషత్ ఖమ్మం, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసు పరిధిలోని, వైరా మండలం, వైరా మున్సిపాలిటీలో చేరిన సోమవరం గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెంబరు 114లో చేయబడిన ప్లాట్ల మింజమలే ప్లాటు నెం. 14, విస్తీర్ణం : 213-33 చ॥గ॥లకు సమానమగు : 178.36 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెంబర్ : 2288/2021** గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : ప్లాటు నెం. 22 ఖాళీ స్థలము, **పడమర** : 25 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 15 ఖాళీ స్థలము, **దక్షిణము** : ప్లాటు నెం. 13 ఖాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **బానోత్ సునీత**, వయస్సు : 28 సం॥లు, భర్త : **నరేష్**, నివాసం : జంపాననగర్ గ్రామము, కొణిజర్ల మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, కొణిజర్ల మండలం మేకాలకుంట గ్రామపంచాయితీలో చేరిన గుబ్బగుర్తి గ్రామ రెవిన్యూ రికార్డులో చేరిన నివేశన స్థలము విస్తీర్ణము : చ॥గ॥ 259.47, ఇందుకు సరియగు చ॥మీ॥ : 216-94లు. అందుగల ఇ.నెం. 1-49గా గల గృహము ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము : 150Sq.Ft, అట్టి గృహము యొక్క వయస్సు : 5 సం॥లు వార్షిక అద్దె రూ. 6,000/-లు, **డాక్యుమెంట్ నెంబర్ : 1318/2023** గల అట్టి స్థిరాస్తి గృహసహిత నివేసన స్థలము హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : ధరావత్ బాబులాల్ గారి ఖాళీ స్థలము, **ఉత్తరం** : బానోత్ రాజు గారి ఖాళీ స్థలము, **దక్షిణము** : బానోత్ రమేష్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB
డోర్ నెం. 1-7-64&65, ట్రంక్‌రోడ్, ఖమ్మం. ఫోన్. 08742-238223, 9346857102

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న రుణములు ఎన్ని నోటీసులు పంపిననూ దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు. రుణము చెల్లించవలసిన కాలము గతించినందున సదరు బంగారు నగలు ది. 01-02-2024 గురువారం ఉదయం 11.00 గం॥లకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలకు జమకట్టుకొనబడును. ఎట్టి కారణము చూపకనే వేలమును రద్దు చేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము సొమ్ము రుణ ఖాతాకు జమలయిన తరువాత కూడా బకాయిలు రద్దు కాని యెడల ఆ రుణ గ్రహీతపై చట్ట రీత్యా తగు చర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. మరియు వేలం తదుపరి ఖర్చులు వారి ఖాతాకు వ్రాయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది.

క్ర. సం.	లోన్ నెం.	లోన్ పొందిన తేది	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	నికర తూకం మొత్తం గ్రాములలో
1.	502112024950081	19-02-2019	కీర్తి రమాదేవి, ఇ.నెం.8-8-39, రిక్కా బజార్, బ్రాహ్మిన్ స్ట్రీట్, ఖమ్మం - 507 001.	18.7
2.	502112024950080	19-02-2019	కీర్తి రమాదేవి, ఇ.నెం. 8-8-39, రిక్కాబజార్ బ్రాహ్మిన్ స్ట్రీట్, ఖమ్మం - 507001.	17.7

ప్రదేశం : ఖమ్మం తేది. 18-01-2024 ఇట్లు : బ్రాంచి మేనేజర్

గమనిక :- 1) వేలంలో పాల్గొనదలచినవారు ఆర్.బి.ఐ. నిబంధనల ప్రకారం పాన్ కార్డు మరియు ఫోటో గుర్తింపు కార్డు ఇవ్వవలెను మరియు రూ.10000/-లు దరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) విజయవంతమైన బిడ్డర్ బిడ్ అమౌంట్‌ను వెంటనే చెల్లించవలెను. లేనిచో దరావత్తు సొమ్మును కోల్పోవుదురు. 3) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంక్ వారికి పూచీ లేదు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WORK FROM HOME

★ మీ ఇంటి నుండే ఆదాయం సంపాదించుకొనే సువర్ణావకాశం, విద్యార్థులకు, నిరుద్యోగులకు, వ్యాపారస్తులకు, మహిళలకు, రిటైర్డ్ ఉద్యోగులకు కేవలం రోజుకు 2 - 3 గంటలు పని చేయడం వలన రూ. 10,000/- నుంచి 30,000/-ల వరకు సంపాదించుకునే సువర్ణావకాశం. ట్రైనింగ్ ఇవ్వబడును. సంప్ర : 7659052277, 6305031524
KMM

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పాఠశాలల అభివృద్ధి పనులను..
త్వరగా పూర్తి చేయాలి

- ఇప్పటికీ చేపట్టని పనుల వివరాలు తెలియజేయాలి
- అధికారుల సమీక్ష సమావేశంలో కలెక్టర్ వీపీ గౌతమ్

పనుల పురోగతిపై సమీక్షిస్తున్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

విద్య, ఇంజినీరింగ్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

ఖమ్మం/ మామిళ్లగూడెం, జనవరి 18: జిల్లాలోని పాఠశాలల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. ఆయన గురువారం ఇంజినీరింగ్ అధికారులతో క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులపై సమీక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణం, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆర్ఎంఎస్ఏ ద్వారా చేపట్టిన డైనింగ్ హాల్, తరగతి గదుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇప్పటికీ చేపట్టని పనుల వివరాలను, కారణాలను తెలుసుకున్నారు. డీఈవో సోమశేఖరశర్మ, సీపీవో శ్రీనివాస్, డీఐఈవో రవి బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నాగశేషు, డీఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బిల్ కలెక్టర్లంతా తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలోకి వెళ్లాలని, బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వారితో ఆయన గురువారం తన చాంబర్‌లో సమావేశమయ్యారు. పన్ను వసూలు లక్ష్యంలో తదురు సమావేశం నాటికి కనీసం పది శాతమైనా సాధించాలన్నారు. నీటి పన్ను కూడా తప్పనిసరిగా వసూలు చేయాలన్నారు లక్ష్యాన్ని పూర్తిచేయని వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పీఆర్ పనులు పూర్తిచేయాలి

పంచాయతీరాజ్ (పీఆర్), గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు కోరారు. ఆయన గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఆయా పనుల పురోగతిపై సమీక్షించారు. జడ్పీ సీఈవో వీవీ అప్పారావు, పంచాయతీరాజ్ ఈఈ విఠల్, డీఈఈ కేవీకే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదకు చెక్కు ఇచ్చిన 'తుమ్మల'

ఎల్‌వోసీ అందిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం, జనవరి 18: రఘునాథపాలెం మండలం గణేశ్వరం గ్రామస్తుడు అజ్మీరా చిన్న ప్రసాద్ కూతురు లాస్యశ్రీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నది. హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నది. ఆమె వైద్య ఖర్చులకు సీఎం సహాయ నిధి నుంచి రూ.2.50 లక్షలకు ఎల్‌వోసీ చెక్కును ప్రసాద్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం అందజేశారు.

ట్రాఫిక్ పోలీసుల మానవత్వం

ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. పాత బస్టాండ్ సెంటర్ వద్ద గురువారం నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ.. ఫిట్స్‌తో పడిపోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు శ్రీనివాసరావు, జె.సాయిలు, హోంగార్డ్స్ ఆఫీసర్ వీరభద్రం వెంటనే స్పందించారు. 108కి ఫోన్ చేశారు. ఆ వాహనం రాగానే ఆమెను అందులోకి చేర్పించారు. వారిని ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, సీఐ అశోక్ అభినందించారు. **–మామిళ్లగూడెం, జనవరి 18**

పలు రైళ్ల పునరుద్ధరణ.. మరికొన్ని రద్దు..

సిటీబ్యూరో, జనవరి 18(నమస్తే తెలంగాణ): రైల్వే నిర్వహణ, పలు కారణాల వల్ల రద్దు చేసిన పలు రైళ్లను పునరుద్ధరిస్తూ రైల్వే అధికారులు గురువారం ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ధర్మాబాద్ – మన్మాడ్, ఔరంగాబాద్ – హైదరాబాద్, నాగర్సోల్ – నర్సాపూర్, ముంబై సీఎస్ఎంటీ – నాందెడ్, నాందెడ్ – పూణె, కాచిగూడ – నాగర్సోల్ స్టేషన్ల మధ్య నిలిచిపోయిన ఆరు రైళ్లను తిరిగి ఈ నెల 20 నుంచి షెడ్యూల్ ప్రకారం నడిపించనున్నామని అధికారులు పేర్కొన్నారు. సౌత్ వెస్ట్రన్ రైల్వే జోన్‌కు సంబంధించి నాందెడ్ – బెంగుళూరు రైల్వే స్టేషన్ల మధ్య నడిచే రైలును యలహంక – కేఎస్ఆర్ బెంగుళూరు స్టేషన్ల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. న్యూఢిల్లీ – హైదరాబాద్ రైల్వే స్టేషన్ల మధ్య నడుస్తున్న రైలు ఈ నెల 20న రద్దు చేసినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు.

నేడు, రేపు అందుబాటులో బీఎల్‌వోలు: కలెక్టర్

మామిళ్లగూడెం, జనవరి 18: ఓటరు జాబితా సవరణలో భాగంగా శని, ఆదివారాల్లో బూత్ లెవల్ ఆఫీసర్స్(బీఎల్‌వోలు) తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు. వారి వద్ద ఓటు నమోదు ఫారాలు, ఓటరు జాబితాలో పేరు, చిరునామా, ఇతర సవరణలకు సంబంధించిన ఫారాలు ఉంటాయని పేర్కొన్నారు. వాటిని పూర్తిచేసి తిరిగి ఇవ్వచ్చని తెలిపారు. ఈ ప్రక్రియను ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఆటో, లారీ ఢీ: ఆటో డ్రైవర్ దుర్మరణం

తిరుమలాయపాలెం, జనవరి 18: పాతర్లపాడు సమీపంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని బీరోలుకు చెందిన నలగాటి సందీప్ (23) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. విధులు ముగించుకొని రాత్రి వేళలో మరిపెడబంగ్లా నుంచి ఆటో నడుపుకుంటూ స్వగ్రామైన బీరోలు వెళ్తున్నాడు. పాతర్లపాడు సమీపంలోని జిన్నింగ్ మిల్లు వద్దకు రాగానే ఖమ్మం నుంచి వరంగల్ వైపు వెళ్తున్న లారీ వేగంగా వెళ్లి ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జు కాగా ఆటోడ్రైవర్ సందీప్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'దాల్ మిల్' మాజీ అధ్యక్షుడు రామారావు మృతి

ఖమ్మం వ్యవసాయం, జనవరి 18: వర్తక సంఘం దాల్ మిల్ శాఖ మాజీ అధ్యక్షుడు తేరాల రామారావు (80) గురువారం మృతిచెందారు. నగరంలోని ఆయన స్వగృహంలో భౌతికకాయాన్ని వ్యాపారులు–వర్తక సంఘం బాధ్యులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, మెంతుల శ్రీశైలం, మన్నెం కృష్ణ, వేణుగోపాల్‌రావు, కల్వకుంట్ల గోపాలరావు, శ్రీనివాసరావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

ఎస్‌బీఐటీలో ఒలింపియాడ్ పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 18: నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 28న బ్రిలియంట్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ జరగనుంది. దీని ప్రచార పోస్టర్‌ను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కృష్ణాపురం విద్యార్థిని

అవార్డు అందుకుంటున్న కృష్ణాపురం విద్యార్థిని హానీ, సహచర విజేతలు

మధిర రూరల్, జనవరి18: కృష్ణాపురం గ్రామానికి చెందిన బొండాల హానీ నేషనల్ ఎస్‌జీఎఫ్ అండర్–14 కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్య బాధ్యులు గురువారం తెలిపారు. టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (సీవోఈ) దానవాయిగూడెంలో ఆమె 9వ తరగతి చదువుతున్నది. జనగామలో నిర్వహించిన స్టేట్‌మీట్ కబడ్డీ టోర్నమెంట్‌లో హానీ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల బాధ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

తెలుగువారి కీర్తి పతాక ఎన్‌టీఆర్

మాజీ ముఖ్యమంత్రి 'నందమూరి' వర్ధంతి సభల్లో వక్తలు

ఖమ్మంలోని ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్

ఖమ్మం/ సత్తుపల్లి/ మధిర/ చింతకాని/ కూసుమంచి, జనవరి 18: దివంగత సినీ నటుడు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్‌టీఆర్) ఆదర్శ మూర్తి అని, తెలుగువారి కీర్తి పతాక అని వక్తలు పేర్కొన్నారు. నటుడిగా ప్రేక్షకులను అలరించడమే కాకుండా రాజకీయ నాయకుడిగా, ముఖ్యమంత్రిగా ప్రజలకు ఎంతో చేరువయ్యారని గుర్తుచేశారు. ఖమ్మం జిల్లాల్లోని అన్ని గ్రామాల్లో వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఆయన వర్ధంతి సభల్లో వారు మాట్లాడుతూ.. ఎన్‌టీఆర్ సేవలను, పాలనను జ్ఞప్తికి తెచ్చారు. అట్టడుగు వర్గాల ప్రజలకు, యువతకు, విద్యావంతులకు రాజకీయ చైతన్యం కల్పించడం నుంచి మొదలుకొని రెండు రూపాయలకు కిలో బియ్యం, ఆస్తిలో మహిళలకు సమాన హక్కు, పక్కా గృహాలు, చేనేత కార్మికులకు ఉపాధి కల్పన కోసం జనతా వస్త్రాలు, పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మాండలిక పరిపాలన విధానం వంటి వాటి వరకూ అన్నింటిలోనూ ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరికొన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

శాంతిభద్రతలకు ప్రాధాన్యం

చింతకాని, జనవరి 18: మండల పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రతలకు మొదటి ప్రాధాన్యం ఇస్తామని ఎస్సై రాజేందర్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లుగా నమోదైన వారికి గురువారం ఆయన కౌన్సెలింగ్ ఇచ్చి మాట్లాడుతూ రౌడీషీటర్లుగా నమోదైన ప్రతిఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ఉండాలని, అలజడులు సృష్టిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రికి కొరివి పెట్టిన తనయ

కృష్ణ అంతిమయాత్రలో కుమార్తె

వైరా రూరల్, జనవరి 18: దాచాపురానికి చెందిన మడుపల్లి కృష్ణ గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. కుమారులు లేకపోవడంతో మృతుడి పెద్ద కుమార్తె మైనా అంతిమ సంస్కారాలు నిర్వహించింది.

సంక్షిప్తం

'డ్రెస్‌కోడ్' పంపిణీ

తల్లాడ, జనవరి 18: అంజనాపురానికి చెందిన కోలాట బృందానికి గురువారం గురజాల నాగభూషణం జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు డ్రెస్‌కోడ్, కొమ్మిని రామయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు గజ్జెలు, కేతినేని చిన్న మల్లయ్య జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు కోలాట కర్రలు అందజేశారు.

ఫ్రీమీల్స్ ఆన్ వీల్స్@200

సత్తుపల్లి టౌన్, జనవరి 18: సత్తుపల్లి లయన్స్ క్లబ్ చేపడుతున్న 'ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్' గురువారం 200వ రోజుకు చేరుకున్నది. కార్యక్రమానికి ఇదే చివరి రోజు అని, 250 మంది కార్మికులకు అల్పాహారం అందించామని క్లబ్ ప్రతినిధులు చలపతిరావు, మందపాటి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

స్వెట్టర్ల అందజేత

సత్తుపల్లి రూరల్, జనవరి 18: తురకగూడెంలోని ఇటుక బట్టీల్లో పనిచేసేందుకు ఇటీవల ఒడిశాకు చెందిన 50 మంది కూలీలు వలస వచ్చారు. వారికి గురువారం సత్తుపల్లికి చెందిన 'సుధా చారిటబుల్ ట్రస్ట్' ఫౌండర్ కొనకళ్ల సుధారాణి స్వెట్టర్లు పంపిణీ చేశారు.

ఆర్థిక సాయం

కారేపల్లి, జనవరి 18: గుంపెళ్లగూడేనికి చెందిన బాదావత్ కృష్ణ ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు మండలంలో అయప్ప మాల ధరించిన శివప్రసాద్, రమేశ్, వీరభద్రం, రాము, శంకర్, రవి, నగేష్, చందు నిర్ణయించారు. ఈమేరకు రూ.5.600 సేకరించి గురువారం బాధిత కుటుంబానికి అందించారు.

ఎదురెదురుగా లారీలు ఢీ

వైరా టౌన్, జనవరి 18: దట్టమైన పొగమంచు కారణంగా రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటన గురువారం తెల్లవారుజామున మండల పరిధిలోని వైరా– పినపాక వంతెనపై చోటు చేసుకున్నది. ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. లారీలు బ్రిడ్జిపైనే నిలిచిపోవడంతో కొన్నిగంటల పాటు ఈ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వైరా పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి తిరిగి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

కేవీకే శాస్త్రవేత్తగా ప్రియాంక

సాయిప్రియాంక

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 18 : ఖమ్మం నగరానికి చెందిన పగడాల సాయిప్రియాంకను కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తగా నియమిస్తూ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో పోస్టింగ్ ఇస్తూ కేవీకే అడ్మినిస్ట్రేటివ్ హెడ్ గిరిధర్‌బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సాయిప్రియాంక ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్‌లో అగ్రికల్చర్ నుంచి ఆమె డాక్టరేట్ అందుకున్నారు. గతంలో జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఎంపికయ్యారు.

జమలాపురం ఆలయంలో అయోధ్య అక్షింతల పంపిణీ

ఎర్రుపాలెం, జనవరి 18: శ్రీరామ జన్మభూమి అయోధ్య బాలరాముడి వద్ద పూజలందుకున్న అక్షింతలు తీర్థక్షేత్ర ట్రస్ట్ నుంచి గురువారం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి చేరుకన్నాయి. ఆ అక్షింతలకు ఇక్కడి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాటిని ఇక్కడి భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఉపప్రధాన అర్చకులు విజయదేవ శర్మ, వేదపండితులు విజయకృష్ణ, అనంతశయనచారి, అర్చకుడు రాజీవ్‌శర్మ పాల్గొన్నారు.

##